# ★ ముద్దాయి ★

న్యాయస్థానం ప్రజాసమూహంతో కిటకిట లాడిపోతుంది. అవినీతి నిరోధక శాఖాధిపతి హత్యాభియోగం మోపబడిన గంగులు– ఖాదు చేసిన సుపాకులు ధరించి అటూ ఇటూ కాపలా వున్న రక్షక భటులమధ్య– బోనులో నుంచున్నాడు ముద్దాయిగా. ప్రమాణం చేయించి నేరారోపణ పత్రాన్ని చదివి వినిపించారు.

'డబ్బు కాజేంచి అవినీతి నిరోధక శాఖాధిపతిని అలిడి ఇంట్లో వొంటరిగా నిద్దరోతుండగా బరిసెతో బాది దారుణంగ హత్య చేసావు. నేరం అంగీకరిస్తావా? లేదా?'

'అంగీకరిస్తాను.'

'నీ తరఫున న్యాయవాదిని నియమించు కుంటావా?'

'అక్కర్లేదు'

'ప్రభుత్వమే నీకో న్యాయవాదిని తమ ఖర్చుమీద నియమించుతారు' ముద్దాయి ఇర కాటంలో పడ్డట్టు జనంలో ఎవరినో వెతుకు తున్నట్టు బిత్తర బిత్తరగా చూచాడు.

సాక్షుల విచారణ ప్రారంభమైంది అట్టే ప్రయాస లేకుండానే, క్రాసు పరీక్షలో గడ్డు ప్రశ్నల అడ్డు లేకుండానే, ప్రాసి క్యూటరుగారు గ్రుడ్డివాడికి అర్థంలేని విధంగా ముద్దాయిమీద హత్యా నేరారోపణ అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్టు న్యాయాధి కారికి అవగతంచేసి సగర్వంగా కూర్చున్నాడు. న్యాయాధికారి ధర్మరాజుగారు ఇక మీరు చెప్పేదేమిటని ముద్దాయికోసం నియమింప బడిన న్యాయవాదికేసి చూసాడు.

◆ ◆ ◆

యమధర్మరాజు చిత్రగుప్తుడికేసి చూసాడు, విచారణకోసం తన ఎదుట నిలబెట్టబడ్డ అవినీతి నిరోధక శాఖాధికారి పాపపుణ్యాలు చెప్పమన్నట్టు.

ఎడా తెరిపీ లేకుండా వ్రాస్తున్న చిత్రగుప్తుడు హఠాత్తుగా ఆగిపోయాడు.

'కొంప మునిగేట్టుందే' అని తనలో తానుగా మాట్లాడుకున్నట్టు గొణుగుతూ గంటం కాస్తా బొడ్లో దోపుకుని బుర్రగోక్కుంటూ సులోచనా ముక్కుమీన్నించి జారిపోతుంటే అవినీతి నిరోధక శాఖాధికారిని చూసి కసుక్కున నాలిక కరచుకుని 'ఈయన అవినీతిశాఖాధికారి', అని 'కాదు అవినీతి నిరోధకశాఖాధికారి'

'బెల్లంకొట్టిన రాయల్లే మాట్లాడడేం' చిత్రగుప్తుడు పరధ్యాన్నం చిత్తగిస్తూ మాట్లాడ్తున్న ఈమాటలకి యమధర్మరాజు కొంచెం విసుక్కున్నాడు.


రచన:

రోహిణి


'చిత్తం చిత్తం క్షమించాలి. భూలోకంలో ఇప్పుడితన్ని హత్యచేసిన గంగులుమీద అభియోగం నడుస్తోంది. బలవత్తరమైన సాక్ష్యాధారాలతో అభియోగం వినిపించి కూర్చున్నాడు ప్రాసిక్యూటరు. ప్రభుత్వంవారు ముద్దాయికోసం నియమించిన న్యాయవాది ఇప్పుడతడ్ని సమర్థించాలి. లేకుంటే..'

లేకుంటే ?'

'ప్రభూ గంగులికింకా ఆయుస్సు తీర లేదు. ఎవరి దగ్గరేం కలికాడో అర్థం కావటం లేదీ ప్రభుత్వం నియమించిన ముద్దాయి తరఫు న్యాయవాది. ఎంతసేపటికీ నోటినుంచి ఒక్క ముక్కయినా వెలువడనీకుండా బెల్లంకొట్టిన రాయల్లే కూచున్నాడు. మరో కాసేపల్లాగే కూర్చుంటే ధర్మరాజుగారు గంగులుకు కాస్తా ఉరిశిక్ష విధించవచ్చు. అక్కడితో మన లెక్కలన్నీ తారుమారు అవుతాయి ఆయుస్సు చెల్లకుండా వాడు కాస్తా ఉరికంబంమీద చస్తే బ్రహ్మదేవుడికి ఎక్స్ప్లనేషనిచ్చుకోలేక చావాలి తర్వాత.

'ముందీ కేసు వివరాలు చెప్పవయ్యా అంటే ఎక్కడో భూలోకంలో ఏదో జరుగుతోందని కంగారు పడ్తావేం? 'కంగారు కాదు మహాప్రభో రికార్డు రికార్డు చెడెట్టుంది–ఆఅమ్మయ్యా లేచాడండీ మన ముద్దాయిగారి ప్లీడరు'

◆ ◆ ◆

కోర్టంతా నిశ్శబ్దంగా ఉండటానికి బదులు, 'ఆ యిందాకట్నించీ మాట్లాడనివాడు ఇప్పుడు మటుకేం మాట్లాడాడ్తే ముద్దాయి నేరం చేసినట్టు ఎప్పుడో బుజువైపోయింది' ఉరిశిక్షా ఖాయం. అనుకుని ఎవరికి వాళ్ళు లేచి ఇళ్ళకిపోయేందుకు తయారౌతున్నారు కోర్టుహాల్లో క్రిక్కిరిసిపోయిన జనం.

'కోర్టువారు సావధానంగా చిత్తగించాలి నా క్లయింటు ముద్దాయి నేరస్థుడు అని అతడే అంగీకరించాడు. అందులో కాదనాల్సింది కూడా అట్టే కనిపించటంలేదు. అవినీతి శాఖాధికారి వంటరిగా ఇంట్లో నిద్దరోతున్న ప్పుడు ముద్దాయి దొంగతనం ధ్యేయంగా అంటే డబ్బు కాజేంచి– డబ్బు కాజేంచి అవును డబ్బు కాజేంచనిది ఎవరు?

◆ ◆ ◆

'కాదు కాదు డబ్బు కాజేంచి కాదు అవును అవున డబ్బు నాజేంచాడనుకో కానీ దొంగతనానికి కాదు హత్య జరిగింది' చిత్రగుప్తుడు చిర్రెత్తినట్లు మాట్లాడ్తుంటే యమధర్మరాజు ఉండబట్టలేక 'ఏమిటయ్యా నీ అయోమయం మాటలు. ఈ ప్రాణి నిలానిలబెట్టి ఏమిటేమిటో చెప్తావేం ఇతని సంగతి మినహా,

'చిత్తం మహాప్రభో ధర్మరాజులు మన్నించాలి భూలోకంలో కొంపలు మునిగే కేసు జరుగుతోంది. అంతా కలిసి గంగులుగాడ్ని ముద్దాయిగా నిరూపించి ఉరిశిక్షేస్తారేమోనని నాకు యమభయంగా వుంది. ఈ న్యాయవాది డబ్బు కాజేంచి డబ్బు కాజేంచి అని నీళ్ళు నముల్తున్నాడు ఏదోఆశించినట్లే అనుమానంగా ఉంది.'

'మరి డబ్బు తిన్నదీ లేనిదీ నీ కంటపడలే'

'లేదు మహాప్రభో లేదు అయితే ఇతగాడు పెళ్ళాంతో– ఆగవే వచ్చేసెల్లో మనం మన

సబుగిరీ చలాయిస్తాం- అంటుంమటుకువిన్నాను. కానీ ప్రాక్టీసులేని వీడికి మునసబు గిరీ ఏమిటీ అని విస్తుపోయిన మాట నిజంకానీ ఇప్పుడు తీరా వీడు మాట్లాకపోవటం చూస్తే'

'అవినీతి లంచగొండితనం విచ్చలవిడిగా విస్తరించిపోయిన భూలోకంలో వీడెవడో అవినీతికి పాల్పడి ముద్దాయిని ఉరికంబాని కెక్కిస్తాడే అని విలవిల్లాడిపోతావేం.'

'వాడెవడో అవినీతికి పాల్పడ్డాడని కాదు ఓవరా! ఈ గంగులుగాడు అనవసరంగా చస్తే బ్రహ్మగారు వూరుకోరే అని'

'అదా! సరే ఈ ప్లీడరుగారిలో నా అంశ ప్రవేశపెట్టానాగు'

◆ ◆ ◆

నా క్లయింటుకూడా అందరిలాగే డబ్బు కాశించాడు. అవినీతి నిరోధకశాఖాధికారి, గొప్పవాళ్లుగా చెలామణీ అవుతున్న కొందరు తుచ్ఛమానవుల వ్యవహారాలను పరిశీలించే పనిలో నిమగ్నుడై వున్నాడని తెలుసుకున్న వాళ్ళలో ఒకడైన ధర్మవీర్ ఠాకూర్‌దాస్ గంగులుకు డబ్బు ఆశజూపి అధికారిని అతడిచే అంతం చేయించాడు. అంతేగాని నాక్లయింటు దొంగతనానికిగాన, అధికారిని చంపలేదు. కోర్టంతా జనం గుసగుసల్తో సముద్రఘోషయిపోయింది. ప్రాసిక్యూటరుకు ముచ్చెమటలు పట్టాయి. న్యాయాధికారి ధర్మరాజు చిరునవ్వులో, చెయ్యిపెట్టి బల్లమీద కొడ్తూ 'ఆర్డర్, ఆర్డర్' అని అరిచాడు. ప్రాసిక్యూటరు చెమటలు తుడుచుకుంటూ లేచి నంచున్నాడు.

'డిఫెన్సు న్యాయవాది చెప్పేది అసందర్భం అనూహ్యం. ఇతడు చెప్పేదానికి ఎక్కడా సాక్ష్యాధారాలులేవు. ఈ వాదనను కోర్టు వారు అంగీకరించరాదని మనవి చేసుకుంటున్నాను.'

'డిఫెన్సు న్యాయవాది తన వాదనను ఏ సాక్ష్యాధారాలమీద చెప్పుతున్నాడో కోర్టు వారికి మనవి చేసుకోవాలి' కోర్టు ఆజ్ఞాపించింది.

'చిత్తగించగోర్తాను. మనకి కనిపించేదంతా నిజంకాదు. కనిపించ ది అబద్ధంకాదు. కోర్టు వారి ఎదుట సాక్ష్యం పలికేవారంతా నిజం చెబుతున్నారనేది నమ్మదగని విషయం. నా వాదన హేతుభూతమయినది. ముద్దాయి దొంగకాడు. అతడు పాతకేడీలలిస్టులో లేడు. ఒకవేళ పరిస్థితుల ప్రభావంవల్ల ప్రస్తుతకేసును బట్టి అతడికి దొంగతనం చెయ్యాల్సిన అవుసర మేర్పడిందనుకుందాం. అయినప్పటికీ అతడు తేలిగ్గా మరొకరి ఇంట్లో దొంగతనంచేసి వుండవచ్చు కాదు కూడదు అవినీతి నిరోధక శాఖాధికారి ఇంట్లోనే అందకుగాను ప్రవేశించాడనుకుందాం. అప్పటికీ అతను దొంగతనంచేసి తేలిగ్గా బైటపడగల అవకాశాలున్నప్పుడు హత్యకూడా ఎందుకు చెయ్యాల్సి వచ్చిందీ అన్నది ఆలోచించాల్సిన విషయం. ప్రాసిక్యూషనువారు సందేహానికి తావివ్వని విధంగా నిరూపించిన విషయం హతుడు నిద్రపోతుంటే ముద్దాయిబడితెతో బాది హత్య చేసాడని దీన్నిబట్టి హతుడు దొంగకి అతని పనిలో ఎ విధమైన ఆటంకమూ కలుగజెయ్యలేదనేది నిర్వివాదంగా ప్రాసిక్యూషనువారే స్థాపించేసారు. అందుచేత తన దొంగతనానికి ఏ విధంగానూ అడ్డురాని వాణ్ణి ముద్దాయి ఎందుకు చంపాల్సి వచ్చిందో విజ్ఞులైన కోర్టు వారు తీవ్రంగా ఆలోచించి పరిష్కరించాల్సిన పాయింటు'

ముద్దాయి ముఖం రంగులుమారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా అతనుబాధ పడ్తున్నాడు.

'అబద్ధం అబద్ధం ఈయన చెప్పేదంతా అబద్ధం. నేనే చంపాను. కావాలనే చంపాను. దొంగతనానికే చంపాను'

మాశారా! ఘనత వహించిన కోర్టువారూ, ముద్దాయికి తను నిర్దోషిగా నిరూపించబడటం ఇష్టంలేదు ఎందుకు గౌరవనీయ కోర్టు వారికి సాక్ష్యం కావాలి. ఈ హత్య చేసినందుకు నీకెంత డబ్బు దొరికింది?'

'ఏం దొరకలేదు'

'ఏమీ దొరకలేగా దొరికింది కాస్తా చేయి జారిపోయిందా'

'అవును. దొంగసొత్తంతా పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు.'

'నీ భార్యపేర బ్యాంకులో హత్యకుముందు వారం పదిరోజులనాడు జమచేసిన చెక్కు మొత్తమెంత?

'పది వేలు'

'అదెక్కడిది'

'లేదు లేదు నేనే చంపాను నాకేమీ ఎవరూ డబ్బివ్వలేదు.'

ప్యాసికూటరు లేచి నుంచున్నాడు

'కోర్టువారు కరుణించి ఈ అడ్డ దిడ్డపు క్రాస్ జరిపించరాదు. ఇది ఏ పుస్తకాల్లోనూ అనుమతించబడలేదు'

'మైడియర్ ప్రాసిక్యూటరు కేవలం పుస్తకాల్నే పట్టుకు ప్రాకులాడే ఇలాంటి తప్పుడు కేసులు ఎన్ని గెలిపించుకోగలవు. ముద్దాయి చేతిలోని బడితెమీద హత్యానేరం మోపడాన్ని కాస్తా శిక్షించి సంతృప్తి పడటం లాంటిది ఇతడ్ని హత్యానేరానికి శిక్షించడం. ముద్దాయి చేతిలోని బడితెలాంటి వాడే ముద్దాయి మరొకరి చేతిలో. ముద్దాయి కథ అతని నోటిద్వారానే వినండి చెప్పు ఎందుకు నువ్వీ దారుణ హత్యాకాండకి పాల్పడ్డావు.

యమధర్మరాజు అంశ ముద్దాయిలో ప్రవేశించింది,

నేనూ ఓ గౌరవ పౌరుడ్నే. మీ అందరిలాగే అడుగడుక్కీ పేరుకుపోయిన అవినీతిలో కూరుకుపోకుండా తప్పించుకు తప్పించుకు అడుగులేస్తూ ఆఖరికి ఈ బురదలో దిగబడిపోయినాను. నేను మొట్టమొదటగా చేపట్టింది ఉపాధ్యాయవృత్తి చదువురాని మొద్దుల్ని ప్యాసు చెయ్యలేదనీ, తనిఖీ అధికారుల అడుగులకు మడుగులొత్తలేదనీ అందులోంచి గెంటేసారు. తరువాతో చిల్లర కొట్టు పెట్టుకున్నాను. బియ్యంలో రాళ్లూ, కొబ్బరినూనెలో వైటాయిలు, సెనగనూనెలో పొగనూనె కలిపి, తప్పుడు కొలతలూ తూకాలు చెయ్యలేక సరుకు చెల్లలేదు దానిమీద పన్నుల భారం అధికార్ల బెదిరింపులూ నా పరిస్థితిని సరుకుచెల్లు సొమ్ము నిల్లుకు తెచ్చాయి కుటుంబభారం పెరిగింది. చెట్టంతకొడుకు

(తరువాయి 15 వ పేజీ)

'ఎక్కడ నువ్వు వుండేది?—

'యిక్కడికి వో మైలు దూరంలో గుడిశెలు వున్నాయి బాబూ అక్కణ్నించి వొస్తో వుంటాను—'

'నీకు చదువుకోవాలని లేదుటోయ్'.

'లేకేం బాబూ వొకటో క్లాసువరకూ చదివాను వీధిబడిలో. అమ్మ లేదు చిన్నతనంలోనే పోయింది. అయ్య కూలిపని చేస్తో వుండేవాడు ఆ సంవత్సరం జబ్బుచేసి మంచం ఎక్కడంతోనే ట్లా చదువు మానుకోవలసివొచ్చింది'

ఎంతో బరువు ధ్వనించింది ఆ కంఠస్వరంలో. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి పాలీషు చెయ్యడం పూర్తయింది.

బూట్లు తొడిగాను. రైల్వే గంట ఒకటి గణమోగింది. రైలు వొస్తున్నట్లుంది. పర్సుతీసి వో రూపాయి వాడికిచ్చాను. నా ఉద్దేశ్యం అతని కవగాహన అయినట్లులేదు. 'చిల్లర తెస్తాను బాబూ' అని రూపాయి అందుకుని బైటకి పరుగుతీశాడు ఆ వానలో. ఒద్దని చెబుదామనుకునే పూరుకున్నాను. బహుశా నా చుట్టూ చేరి వాళ్ళు ఏమైనా అనుకుంటారేమో నన్న భయంవలన కావొచ్చు. ఆ తరవాతనా 'వేనిటీ'కి నాకే సిగ్గయింది పోర్టరు వొచ్చి సామానంతా వో కంపార్టుమెంటులో వుంచానని చెప్పాడు. సూట్ కేస కూడా అందుకుని 'పదండి బాబూ ఆలిస్యమౌతున్నది' అన్నాడు. నేను కంపార్టుమెంటులోకి వెళ్ళి కూర్చున్నాను. జనం ఎక్కువరు లేరు ఆ పెట్టెలో వున్న నలుగురు రైనుగురు పాసెంజర్లూ నిద్రావస్థలో వున్నారు. కిటికీ తెరిచి వో మూలగా కూర్చున్నాను. సన్నగా తుంపరపడుతోంది. ప్లాట్ఫారంమీద లైట్లు వెలిగించారు అప్పుడే గంటమోగింది. రైలు కదిలింది. నెమ్మదిగా వేగం హెచ్చసాగింది. కిటికీలోంచి బైటికి చూస్తోన్న నాకు వో పది గజాల దూరంలో వానలోంచి తడిసి పరిగెత్తుకుంటో వొస్తోన్న బూటు పాలీషు కుర్రాడు కనిపించాడు నా వైపుకి వొస్తున్నట్లున్నాడు. చిల్లర యివ్వాలన్న ఆతృత గావును! రావొద్దని చేయివూపాను. కాని వాడికది అర్థమయినట్లు లేదు నా దగ్గరకివొచ్చి నా గుప్పెట్లో చేయి వుంచాడు. ఆతృతగా అందుకున్నాను నేను. హెచ్చిన రైలు గమనంలో నా చేతులు విడిపోయినాయి. గుప్పిట తెరచి చూశాను క్రొత్తరూపాయినోటు! నేను యిచ్చినది.

'చిల్లర దొరకలేదు బాబూ. ఈసారి ఎప్పుడన్నా వొచ్చినపుడు యిద్దురుగానీ.' అంటోన్న వాడిమాటలు గాలి హోరులో కలిసిపోయినా, నా గుండెలో మాత్రం బిగ్గరగా ధ్వనించాయి. ఏదో భరించలేని వెలితి తోచినట్లయింది నా మనసుకి. ఆ బూటు పాలీషు కుర్రాడు. అమాయకత్వం తొణికిసలాడే వాడికళ్లు స్థిరపడ్డ ఆ చీకట్లోంచి నన్ను పలకరిస్తున్నట్లే అనిపించింది. రైలుమాత్రం ఏదో గమ్యం చేరుకోవాలన్న తహతహలో ముందుకి దూసుకుని వెడుతోంది

ఆ తరవాత చాలాసార్లు ఆ వూరువొచ్చాను, ఏవో పనులమీద వొచ్చినప్పుడల్లా ఆ బూట్ పాలీషు కుర్రాడికోసం స్టేషన్లో వెదుకుతూ వుంటాను. వాణ్ని కలుసుకుని వాడికో అయిదు రూపాయల నోటు యిచ్చి వాడి కళ్ళల్లో వెలిగే ఆనందాన్ని గమనించాలని ఆశపడుతో వొచ్చాను. కాని వాడు ఏమై నాడో తిరిగి నాకు కనబడలేదు.

—

## ముద్దాయి

(12 వ పేజీ తరువాయి)

టైఫాయిడ్తో తీసుకుచచ్చాడు ధర్మాసుపత్రివారు కరుణించి ఇచ్చే ఎర్రనీళ్లు తాగలేక గతిలేక గుమాస్తాగా చేరానో వ్యాపారిగ్గర. దొంగలెక్కలు వ్రాయటం చేతకాలేదని ఉద్యాసన చెప్పాడు. ఇంట్లో వస్తువులు చూడలేక ఆయన్నే ఆశ్రయిద్దామని పోయాను. కసరికొట్టాడు. 'రాజా హరిచంద్ర్ వారికి మళ్ళీ మేంకావాలి వచ్చినాడ్ అన్నాడు.' నా పేరు గంగరాజు రాజా హరిశ్చందర్ కాబోరికైనా పోలనన్నాను. రెచ్చిపోయాడు. నేను కాళ్ళు పట్టుకున్నాను. 'ఈ మాటు మీరేం చెబితే అది చేస్తానన్నాను.'

'అయితే మన్నిని సంసాగలవ్' అన్నాడు

'ఆ' అన్నాను.

పదివేలకి చెక్కిచ్చి భలారా వాళ్ళని చంపమన్నాడు. తన పేరు బైటికివస్తే చెక్కు చెల్లకుండా చేస్తానన్నాడు. చెక్కు బ్యాంకులో నా భార్యపేర జమచేసి ఆయన చెప్పిన పని కాస్తా చేసేసాను.'

కోర్టువారు అన్నానికి లేచారు వారితో బాటు జోరా అనుకుంటూ ఎవరిమటుకు వాళ్ళు వాళ్ళ తోవన పడ్డారు.

—


### కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు ఆఫీసు

### మచిలీపట్నం

### I. P. 1/65 Gudivada Sub Court File

మద్ది శ్రీనివాసరావు – పిటీషనరు/(డెటరు)

పై నెంబరు పిటీషనరు/డెటరు తాలూకు Cloth Stock అనగా, చీరెలు, ట్విన్ సిల్కులు, కోటింగులు, షర్టింగులు వగైరాలున్నూ సైకిల్ రిక్షా, Monac రేడియో ఒకటిన్నీ, ఉషా టేబిల్ ఫాన్, వగైరా వరాస్తులు కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు గారి ఆఫీసులో ది. 23-3-1965 వ తేదీ సాయంత్రం 2 గం॥ల లగాయతూ బహిరంగముగా వేలం వేయబడును. క్రెడిటర్లు వేలము గో పాడుకొనవచ్చును. పాటు సరుకులు పూర్తి వివరములు మా ఆఫీసులో ముందుగా తెలుసుకొన వచ్చును.

షరతులు :- పాట కొట్టివేసిన వెంటనే యావత్తు మొత్తము చెల్లించి సరుకులు తీసుకొని వెళ్ళవలెను.

(సం) పి. ఆదిశేషావతారం,
కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు
Appointed as intrem receiver
in I 1/ ౨
మచిలీపట్నం
ది 11-2-64